అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదు

మల్లాపూర్, జనవరి 25: అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్లాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో ప్రొటోకాల్ వివాదంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులను ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దేవ మల్లయ్య, ఏనుగు రాంరెడ్డి, ముద్దం శరత్‌గౌడ్, బండి లింగస్వామిగౌడ్, డబ్బ రమేశ్, గౌరు నాగేశ్, బిట్ల నరేశ్, చిట్యాల లక్ష్మణ్, బదినపల్లి ప్రేమ్, కొంపల్లి రాజు, కుందేళ్ల నర్సయ్య, ద్యాగ గంగారెడ్డి, జగన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డితో పాటు ఇద్దరు కాంగ్రెస్ నాయకులు తనను చంపుతానని బెదిరించారని కొత్తదాంరాజ్‌పల్లికి చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు మేకల సతీశ్ వేర్వేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజుకు ఫిర్యాదు చేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT METPALLY
O.S. No. (32) 2022
Between:
Rampally Parandham, S/o. Rajalingam, and Age: 52 years Occupation: Private Employee, R/o. H.No.1-4-23/1/A, Metpally (V) of Jagtial District...
...Plaintiff
AND
1). Rampally Anasuya, W/o.Rajalingam, and Occupation: House hold, R/o. H.No.1-4-23/1/A, Hanuman nagar, Metpally (V) of Jagtial Dist. Died and others...
...Defendants
To
1. Rampally Ganesh, S/o. Rajalingam, Age: 56 years Occupation: Private Employee, R/o. H.No.1-4-205, opposite Agriculture Market, Metpally (V) of Jagtial District (D5).
2). Rampally Rama Devi, D/o. Rajalingam @ Kattekola Aruna, W/o. Ramesh, and Age: 48 years, Occupation: Beedi roller, R/o. H.No.1-4- 84/2/4, Adarshanagar Koratla Town and Mandal Jagtial Dist (D8).
3). Rampally Swarupa, D/o. Rajalingam @ Kunden Swarupa, W/o. Sudarshan, Age: 40 years, Occupation: House hold, R/o. Kunden Saree center, Bhavanipet, PUNE (Maharashtra) (D10)
WHEAR AS the plaintiff has instituted a suit against you for partition and separate possession, you are here to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer the claim all such question on the day 20-02-2025 at 10-30 am in the fore noon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend the really in support of your defence.
//By order of court//
Sd/-M.VENKATA RAMANA MURTHY
Advocate and Notary, Koratla

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All
VEHICLE FOR SALE
★ Maruthi Ertiga smart Hybrid car ZDI+BS IV 2019-model Vehicle No: TS07GP2242, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000
PLOT FOR SALE

★ Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

దండం పెడుతున్నా.. బిల్లులు ఇవ్వండి

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల విజ్ఞప్తి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, జనవరి 25 : 'చేతులు జోడించి దండంపెట్టి చెబుతున్నా.. వీరికి నిధులు వెంటనే విడుదల చేయండి' అని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ తమ పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ గ్రామసభ సాక్షిగా పెట్రోల్ పోసుకోని ఆత్మహత్యాయత్నం చేసుకోగా.. పలు గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సర్పంచుల పరిష్కారం కోసం ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు చేపట్టిన పనుల పెండింగ్ బిల్లులు ₹600 కోట్ల మేర ఉన్నాయని, చాలా మంది పేదవాళ్లు ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో గ్రామసభలు పూర్తిగా పోలీసు పహారా మధ్య రాజకీయ పార్టీ సభల్లా జరుగుతున్నాయని ఆరోపించారు. గ్రామసభల్లో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, ఇష్టానుసారంగా కేసులు పెడుతున్నారని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు మైదాస్ శ్రీనివాస్, గౌరు నాగేశ్, ఏనుగు రాంరెడ్డి, దేవ మల్లయ్య, అలిశెట్టి రవి, భూక్య గోవిందనాయక్, కుందేళ్ల రాజేశ్, ముద్దం శరత్, బండి లింగస్వామి, మేకల సతీష్, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

కాలయాపన కోసమే గ్రామ సభలు

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, పక్కన బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల, జనవరి 25: మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్, ఇప్పుడు కాలయాపన కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నదని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో రూ. 60 వేలలోపు పంట రుణం ఉన్న రైతులకు ఇంకా మాఫీ కాలేదన్నారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా రైతులకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, లేకపోతే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్ మాట్లాడుతూ, జగిత్యాల మున్సిపల్ పాలకవర్గం ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఇరువర్గాల మధ్య మాటలు పేలాయన్నారు. కేసీఆర్ నేతృత్వంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక కృషితో జగిత్యాల అభివృద్ధి చెందినట్లు తెలిపారు. జగిత్యాలకు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, మ్యాంగో, వ్యవసాయ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇతర అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అల్లాల ఆనంద్ రావు, వొళ్లెం మల్లేశం, తుమ్మ గంగాధర్, అయిల్నేని ఆనంద్ రావు, మజాహిర్ రిజ్వాన్, వొల్లాల గంగాధర్, చింతల గంగాధర్, సాగి సత్యం రావు, లక్ష్మణ్, నక్క గంగాధర్, వేణు మాధవ్, అయిల్నేని వెంకటేశ్వర్ రావు, గాజుల శ్రీనివాస్, మోహన్, చాంద్, అల్లాల దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవం

జగిత్యాల/మెట్‌పల్లి/జగిత్యాల టౌన్/కోరుట్ల/మారుతీనగర్/పెగడపల్లి/సారంగాపూర్/ కథలాపూర్/రాయికల్/కొడిమ్యాల, జనవరి 25: జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు అవగాహన ర్యాలీలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో విద్యార్థులు, యువకులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కాగా, జగిత్యాలలో నిర్వహించిన ఓటరు దినోత్సవంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రవికుమార్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, మల్లికార్జున్, అధ్యాపకులు పాల్గొన్నారు. జగిత్యాల మెడికల్ కాలేజీలో స్వీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, నర్సింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, స్వీప్ జిల్లా నోడల్ అధికారి దేవేందర్ రెడ్డి, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ ఎండీ హకీమ్, ఈడీఎం మమత, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శిల్ప, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లిమేరీ, అధ్యాపకులు యతిరెడ్డి, మనోజ్, ఎన్ నాగమల్లిక, ఎస్‌బీఎం చిరంజీవి, హరిణి, సరిత, రంజిత్, ప్రకాశ్ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని 19వ వార్డులో వృద్ధ ఓటరును శాలువాతో సత్కరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు వివరించారు. ఈ కార్యక్రమాల్లో బీఎల్వో నదీమాబేగం, బీఆర్ఎస్ నాయకుడు ఆకుల ప్రవీణ్, అధ్యాపకులు వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి జాతీయ రహదారి మీదుగా నంది చౌరస్తా వరకు ఓటరు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, డీఎస్పీ రాములు, సీఐ సురేశ్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్, తహసీల్దార్ కిషన్, అధ్యాపకులు, రెవెన్యూ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ముత్యంరెడ్డి విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సందీప్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, అధ్యాపకులు సుశీల, రుకీయా, సహీద్, విద్యార్థులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, బీఎల్వోలు, పెగడపల్లిలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డీటీ లాస్యశ్రీ, ఎంపీవో మహేందర్, ఆర్ఐలు ఆంజనేయులు, శ్రీనివాస్, జమున పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో తహసీల్దార్ జమీర్, ముంతాజొద్దీన్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, లచ్చాలు, ఎంపీవో సలీమ్, డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు. కథలాపూర్‌లో తహసీల్దార్ వినోద్, ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్, రాయికల్ పట్టణంలో తహసీల్దార్ ఖయ్యూం, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, ఎంఈవో రాఘవులు, కౌన్సిలర్ అనురాధ, ఉపాధ్యాయులు రమేశ్, రవీందర్, మల్లేశం, సత్యనారాయణ, గంగ జమున, నాగరాజు, తిరుమల, గంగాధర్, కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణు, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బావమరుదులపై బావ కత్తితో దాడి

మల్యాల, జనవరి 25: బావమరుదులపై బావ కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని ముత్యంపేట గ్రామంలో శనివారం జరిగింది. ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన అనసూరి నవ్య వివాహం ముత్యంపేటకు చెందిన గుండోజీ చంద్రశేఖర్‌తో 2021లో పెద్దల సమక్షంలో జరిగింది. కాగా, ఏడాది తర్వాత భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో నవ్య అత్తింటి వారిపై కేసు పెట్టింది. ఈ క్రమంలో పంచాయితీ విషయమై మాట్లాడేందుకు శనివారం నవ్యతో పాటు ఆమె సోదరులు అనసూరి నవీన్‌కుమార్, అనసూరి శివసాయి ముత్యంపేటలోని చంద్రశేఖర్ ఇంటికి వెళ్లారు. పంచాయితీ విషయమై మాట్లాడుకుంటున్న క్రమంలో నవ్య భర్త కుటుంబ సభ్యులను చెప్పుతో కొడతానని సైగ చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన చంద్రశేఖర్ తన వద్ద గల కత్తితో అనసూరి నవీన్‌కుమార్, అనసూరి శివసాయిపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. నవ్య ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్‌తో పాటు కుటుంబ సభ్యులు రాజశేఖర్, పుష్పలత, శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన

సారంగాపూర్, జనవరి 25: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర రాంచందర్ రెడ్డి, కళాకారులు పరశురాం, మహిపాల్, రాజేందర్, ప్రవీణ్, రమేశ్, పోచయ్య, అశోక్, రాజ్‌కుమార్, ప్రకాశ్, సురేశ్, రమ్య, రాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పథకాల అమలులో సర్కారు విఫలం

సారంగాపూర్, జనవరి 25: ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ప్రతి గ్రామంలో అర్హులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మెరుగు రాజేశం, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు రాంచంద్రం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

కథలాపూర్, జనవరి 25: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం దుంపేట, దూలూర్, సిరికొండ, చింతకుంట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం చింతకుంటలోని శ్రీసత్యానంద మహర్షి ఆశ్రమంలో గల తారకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ప్రాంత రైతుల కల నెరవేర్చాలనే ఉద్దేశంతో సూరమ్మ ప్రాజెక్టు పనులు చకచకా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వానం కాలం సీజన్ నాటికి సూరమ్మ ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచాలన్నదే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, నాయకులు నాగరాజు, అంజయ్య, సత్యనారాయణ, గంగాధర్, హరిప్రసాద్, హేమలత, మల్లేశ్‌యాదవ్, గంగప్రసాద్, ఎండీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ జరిపించాలి

మల్లాపూర్, జనవరి 25: సిరిపూర్ సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సహకార సంఘం చైర్మన్ బద్ధం అంజిరెడ్డి కోరారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను శనివారం ఆయన ప్రారంభించడంతో పాటు పాలకవర్గం, సంఘ సభ్యులతో కలిసి మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘంలో 2015-2021 వరకు సుమారు రూ.6 కోట్లకుపైగా పలు దఫాలుగా అప్పటి సీఈవో, జిల్లా స్థాయి అధికారులు సమష్టిగా కలిసి అవినితీకి పాల్పడినట్లు ఆరోపించారు. 2015కు ముందు సహకార సంఘం రూ.2 కోట్ల మేర లాభాల్లో ఉండేదని, 2021లో ఆడిట్ లెక్కల ప్రకారం అప్పటికే రూ.2 కోట్ల మేర మాయమైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్, సీఈవో రాజేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

THE KARIMNAGAR DIST.CO-OP.CENTRAL BANK LTD,KARIMNAGAR
ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ కరీంనగర్
RBI LICENCE NO: RPCD(H) Coop/6/05.08.03/2011-12, Dt: 28-11-2011 (ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)
email:kardccb@gmail.com, Our Website:www.karimnagardccb.org, Fax 0878-2262192

సర్వసభ్య సమావేశము నోటీసు

ది.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥, కరీంనగర్ యొక్క సర్వసభ్య సమావేశము తేది: 27-01-2025, సోమవారము రోజున ఉ॥ 11.30 గం॥లకు **"కేంద్ర కార్యాలయము, కరీంనగర్"** నందు శ్రీయుత గౌ॥ **శ్రీ కొండూరు రవీందర్ రావు,** బ్యాంకు అధ్యక్షుల గారి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. కావున కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు యొక్క గౌరవ సభ్యులందరు సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరనైనది.

కరీంనగర్. 25-01-2024
సం/- యన్. సత్యనారాయణ రావు
ముఖ్యకార్యనిర్వహణాధికారి

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కథలాపూర్, జనవరి 25: కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన కనికరపు నర్సయ్య(42) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. నర్సయ్య శనివారం రాత్రి ఇంట్లో ఉరేసుకోగా, కుటుంబసభ్యులు గమనించి అరవడంతో సమీపంలో ఉన్న వారు వచ్చి 108 అంబులెన్స్‌లో కోరుట్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే నర్సయ్య మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.

ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి రూరల్, జనవరి 25: కోనరావుపేట గ్రామంలో రెడ్డి సంఘం, కరీంనగర్ మెడికవర్ దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యుడు శ్రీకాంత్ సుమారు 120 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ దవాఖాన హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, రెడ్డి సంఘం అధ్యక్షుడు మ్యాడెపు సతీశ్‌రెడ్డి, సభ్యులు చిన్నారెడ్డి, ప్రశాంత్, తదితరులున్నారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల తీర్పును అమలు చేయాలి

మెట్‌పల్లి, జనవరి 25: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మాదిగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో డప్పులతో ఊరేగింపుగా ఇందిరానగర్ నుంచి 63వ జాతీయ రహదారి మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు ఉల్లెందుల గంగారాం, శశికుమార్, బర్ల రమేశ్, పాలెం రాజయ్య, బర్ల లక్ష్మణ్, లింగంపల్లి సంజీవ్, దివాకర్, రవి, సందీప్, లంక శ్రీకాంత్, జనార్దన్, చిన్నరాజం, హన్మంతు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి సౌర విద్యుత్ ప్లాంట్లు

పెగడపల్లి, జనవరి 25: గ్రామాల్లో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్డీవో ఏపీడీ చరణ్‌దాస్ పేర్కొన్నారు. నందగిరి గ్రామ సమీపంలో సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం శనివారం ఆయన రెడ్‌కో ఏడీవో లక్ష్మీకాంతరావుతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం మల్లేశం, ఏపీఎం సమత, సీసీలు రవికుమార్, స్వామి, శశికుమార్, తిరుపతి, రాము, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

జగిత్యాల రూరల్, జనవరి 25: బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేసి, పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పిలుపునిచ్చారు. జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి, మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యే వరకు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ప్రశ్నించాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన భవనగిరి గంగయ్య మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆనందరావు, గంగారెడ్డి, లింగన్న, శంకర్, మహేష్, రజినీ, సుమలత పాల్గొన్నారు.

పూలే దంపతుల సేవలు చిరస్మరణీయం

జగిత్యాల, జనవరి 25: మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పూలే పార్కులో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ వొద్ది శ్రీలత, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగ భూషణం, నాయకులు కిషన్, లక్ష్మీనారాయణ, విజయ్, నరేశ్, గంగాధర్, శ్రీమంజరి, జలజ పాల్గొన్నారు.

అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టవద్దు

జగిత్యాల/జగిత్యాల రూరల్, జనవరి 25: అంబారిపేటలోని అటవీ పార్కుకు స్థానిక రైతులకు టికెట్ లాంటి ఆంక్షలు పెట్టవద్దని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన పార్కును సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, అంబారిపేట రైతులకు టికెట్ లాంటి ఆంక్షలు పెట్టవద్దని, పార్కులోకి వచ్చే సందర్శకుల వివరాలు ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, అటవీ శాఖ రేంజ్ అధికారి పద్మారావు, డిప్యూటీ రేంజర్ శ్రీనివాస్, బీట్ అధికారి శ్రీనివాస్, కౌన్సిలర్లు దుర్గయ్య, హన్మాండ్లు, జయశ్రీ, జీవన్, ఆసియా, సుల్తానా, నాయకులు రాజేందర్, రజినీకాంత్, శేఖర్, గిరిదర్, అల్లాల సరిత, రమేశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, జనవరి 25: అర్వల్లి గ్రామానికి చెందిన సూర గంగాధర్ రెడ్డి తల్లి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల టవర్ సర్కిల్, జనవరి 25: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా యూత్ అధికారి రాంబాబు పేర్కొన్నారు. జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా జిల్లా య